ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 29.08.2026 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉజ్బెకిస్థాన్ లో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు తాష్కెంట్ చేరుకున్నారు.
2. భారతదేశం తన నాగరికత వారసత్వం, సంస్కృతి, సామర్థ్యాలపై పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్న దేశంగా అవతరించిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు.
3. నేపాల్‌లో ఇప్పటి వరకు 88 మంది భారతీయ పౌరులను రక్షించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది.
4. ఈరోజు జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటున్నారు.

## PM-UZBEKISTAN:

ఉజ్బెకిస్థాన్ లో రెండు రోజుల పర్యటన కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు తాష్కెంట్ చేరుకున్నారు. ఇటీవలి సంవత్సరాలలో రెండు దేశాల మధ్య వ్యాపారం అనేక రెట్లు పెరిగింది. ప్రధానమంత్రి మోదీ పర్యటన ద్వారా రెండు దేశాలకు వ్యాపార అవకాశాలు మరింత పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. సుమారు వంద కోట్ల ద్వైపాక్షిక వాణిజ్యంతో ఉజ్బెకిస్థాన్‌కు చెందిన టాప్ 10 వ్యాపార భాగస్వాములలో భారతదేశం ఒకటిగా ఉంది. రాబోయే మూడు సంవత్సరాలలో ఈ మొత్తాన్ని రెట్టింపు చేయాలని రెండు దేశాలు భావిస్తున్నాయి. భారత్ నుండి ఎగుమతి అయ్యే ప్రధాన వస్తువులలో ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులు, యాంత్రిక పరికరాలు, వాహన విడిభాగాలు, సేవలు, శీతలీకరించిన గేదె

మాంసం, ఆప్టికల్ సాధన పరికరాలు, మొబైల్ ఫోన్లు ఉన్నాయి. ఉజ్బెకిస్థాన్ నుండి భారతదేశం దిగుమతి చేసుకునే వాటిలో ప్రధానంగా పండ్లు, కూరగాయల ఉత్పత్తులు, ఎరువులు, రసాల ఉత్పత్తులు, సారాలు ఉన్నాయి. ఆకాశవాణితో మాట్లాడిన ఉజ్బెకిస్థాన్ వాణిజ్య, పరిశ్రమల మండలి చైర్మన్ సలహాదారు అలీషర్ షైఖోవ్, రాబోయే సంవత్సరాలలో రెండు దేశాలు తమ వ్యాపారాన్ని రెట్టింపు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని, ఈ రంగాలు ప్రధానంగా ఆరోగ్యం, ఫార్మా, ఐటీ, వ్యవసాయానికి సంబంధించి ఉంటాయని తెలిపారు. ఆకాశవాణికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఉజ్బెకిస్థాన్‌లోని భారత రాయబారి స్మితా పంత్ మాట్లాడుతూ, రెండు దేశాలు కనెక్టివిటీ సమస్యపై కూడా చర్చిస్తాయని చెప్పారు.

NSD

**UP-RAJNATH:**

భారత్ కేవలం ఒక ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మాత్రమే కాకుండా, తన నాగరికతా వారసత్వం, సంస్కృతి, సామర్థ్యాలపై పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉన్న దేశంగా అవతరించిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. లక్నోలోని బాబాసాహెబ్ భీమ్‌రావ్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం 11వ స్నాతకోత్సవంలో ఆయన మాట్లాడారు . ఈనాడు భారత్ మాట్లాడుతుంటే ప్రపంచం ఆలకిస్తోందని ఆయన అన్నారు. నవభారతదేశంలో జరిగిన అతిపెద్ద మార్పు దేశం ఇకపై కేవలం ప్రపంచ షరతులను అనుసరించడం లేదని, నిబంధనలను రూపొందించడంలో కూడా తన వంతు పాత్ర పోషిస్తోందని రక్షణ మంత్రి అన్నారు. కేవలం డిగ్రీలను పంచడమే కాకుండా దేశ నిర్మాణమే విశ్వవిద్యాలయాల ప్రధాన ధ్యేయంగా ఉండాలని రక్షణ మంత్రి చెప్పారు. న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వ ఆదర్శాలకు కట్టుబడి, దేశ నిర్మాణంపై మక్కువ ఉన్న యువతను విద్యాసంస్థలు తీర్చిదిద్దాలని రాజ్ నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. గత 12 ఏళ్లలో భారతదేశంలో విద్య నాణ్యత, అందుబాటు ధరలు, అందరికీ విద్య వంటి అంశాలలో మెరుగుదల కనిపిస్తోందని రక్షణ మంత్రి చెప్పారు.

బైట్ ... రాజ్ నాథ్ సింగ్

పరిశోధన & అభివృద్ధి ( R&D) రంగంలో వ్యయం రెట్టింపు అయిందని, 34 ఏళ్ల తర్వాత నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేశామని రాజ్ నాథ్ సింగ్ గుర్తు చేశారు.

NSD

**SITHARAMAN US VISIT:**

అమెరికాలో పర్యటిస్తున్న కేంద్ర  ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ చికాగోలో జరిగిన ఒక ఉన్నత స్థాయి బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. భారతదేశం సాధిస్తున్న విస్తృత వృద్ధి, సంస్కరణల ఊపందుకున్న తీరు అలాగే దీర్ఘకాలిక పెట్టుబడులకు లభిస్తున్న విస్తృత అవకాశాలను వివరించారు. "భారత్ తయారీ రంగం – దేశం కోసం, ప్రపంచం కోసం తయారీ" అనే నినాదం ఈ సమావేశంలో ప్రధానాంశంగా నిలిచింది. తయారీ రంగం, కృత్రిమ మేధస్సు, డిజిటల్ టెక్నాలజీ, ఆర్థిక సేవలు, మౌలిక వసతులు, ఆహార శుద్ధి, రక్షణ రంగం, అధునాతన సాంకేతికతలు వంటి వివిధ రంగాలలో ఉన్న పెట్టుబడి అవకాశాలపై చర్చలు జరిగాయి

NSD

**GOVT - PER DROP MORE CROP:**

ఈ ఏడాది జులై నాటికి 'పెర్ డ్రాప్ మోర్ క్రాప్' (Per Drop More Crop) పథకం కింద 115 లక్షల హెక్టార్లకు పైగా సాగు భూమిని సూక్ష్మ సేద్యం (మైక్రో-ఇరిగేషన్) పరిధిలోకి తెచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. వ్యవసాయ రంగంలో నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, పొలం స్థాయిలో నీటిని సమర్థవంతంగా ఉపయోగించడాన్ని ప్రోత్సహించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. 'పెర్ డ్రాప్ మోర్ క్రాప్' జనవరి 2006లో సూక్ష్మ సేద్యం కోసం కేంద్ర ప్రాయోజిత పథకంగా ప్రారంభమైంది. 2015-16 నుండి 2021-22 వరకు దీనిని అధికారికంగా 'పెర్ డ్రాప్ మోర్ క్రాప్' గా మార్చి, ప్రధాన మంత్రి కృషి సించాయ్ యోజనలో ప్రధాన భాగంగా అమలు చేస్తున్నారు. ఈ పథకం కింద సూక్ష్మ సేద్య వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడానికి లబ్ధిదారునికి గరిష్టంగా ఐదు హెక్టార్ల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. చిన్న, సన్నకారు రైతులకు 55 శాతం, ఇతర రైతులకు 45 శాతం ఆర్థిక సహాయం అందుతుంది. గత

మూడేళ్లలో ఎనిమిది వేల నూట ఇరవై మూడు కోట్ల రూపాయలకు పైగా కేంద్ర సహాయాన్ని పథకం కింద విడుదల చేశారు. పంటల ఉత్పాదకతను పెంచడానికి, రైతుల ఆదాయాన్ని వృద్ధి చేయడానికి ఈ పథకం కచ్చితమైన నీటి నిర్వహణను ప్రోత్సహిస్తోంది.

NSD

**INDIA - NEPAL FLASH FLOOD:**

బుధవారం సంభవించిన ఆకస్మిక వరదల తర్వాత నేపాల్‌లో ఇప్పటి వరకు 88 మంది భారతీయ పౌరులను రక్షించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ సోషల్ మీడియా పోస్ట్‌లో ఈ విషయం తెలియచేస్తూ ... 287 మంది భారతీయ పౌరులు ఆచూకీ లేకుండా పోయారని తెలిపారు. ఇతర జాతీయతలు కలిగి ఉన్న సుమారు 128 మంది భారతీయ సంతతి వ్యక్తులు కూడా గల్లంతైనట్లు ఆయన చెప్పారు. రసువాలోని ఒక జలవిద్యుత్ ప్రాజెక్ట్ నుండి నలుగురు భారతీయ పౌరులను ఈరోజు రక్షించినట్లు జైస్వాల్ వెల్లడించారు. ఈరోజు చైనా నుండి 120 మంది భారతీయ పౌరులు నేపాల్‌లోకి ప్రవేశించినట్లు కూడా ఆయన తెలిపారు. మృతదేహాలను గుర్తించడానికి డీఎన్ఏ నమూనాల విశ్లేషణలో సహాయం చేసేందుకు భారత్ నుండి ఆరు ఫోరెన్సిక్ నిపుణుల బృందాలు ఈరోజు కాఠ్మాండు చేరుకోనున్నాయి. టన్నెల్ రెస్క్యూ రికానేసన్స్ కోసం ప్రత్యేక సాంకేతిక బృందం నిన్న కాఠ్మాండు చేరుకుని ప్రభావిత ప్రాంతంలో టన్నెల్ రెస్క్యూలో సహాయం చేయడానికి పని ప్రారంభించింది. వారి సిఫారసులు, సూచనల ఆధారంగా, పరికరాలతో కూడిన ప్రత్యేక టన్నెల్ రెస్క్యూ బృందం భారత్ నుండి ఈరోజు నేపాల్‌కు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. లక్నోలో విలేకరులతో మాట్లాడిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, నేపాల్‌లో నెలకొన్న సంక్షోభ పరిస్థితిపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోందని చెప్పారు. నేపాల్‌కు అవసరమైన అన్ని సహాయాలను అందించడానికి భారత్ సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారని రక్షణ మంత్రి చెప్పారు. నేపాల్‌లో సంభవించిన ఆకస్మిక వరదల కారణంగా వందలాది మంది ప్రాణాలు కోల్పోవడం, భారీ విధ్వంసం జరగడం పట్ల భారత ప్రభుత్వం చూపిన స్పందన, అందించిన సహాయంపై నేపాల్ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ ఈరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆకస్మిక

వరదల వల్ల మృతుల సంఖ్య 616కి చేరింది, వందలాది మంది ఇంకా ఆచూకీ లేకుండా ఉన్నారు. భోటే కోషి నదిలో సంభవించిన భయంకరమైన వరదల కారణంగా దక్షిణ చిత్రవన్ జిల్లాలో లభ్యమైన, ఎలాంటి ఆచూకీ తెలియని, ఎవరూ క్లెయిమ్ చేయని 229 మృతదేహాలను ఖననం చేయాలని నేపాల్ అధికారులు నిర్ణయించారు. మృతదేహాలు పాడైపోతుండటం అలాగే ఇన్‌ఫెక్షన్ ముప్పు ఉందనే ఆందోళనల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

NSD

**NATIONAL SPORTS DAY – CAPSULE:**

భారతదేశం గర్వించదగిన గొప్ప క్రీడాకారులలో ఒకరైన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఈరోజు జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ దినోత్సవం భారతదేశపు గొప్ప క్రీడా వారసత్వాన్ని కీర్తిస్తూ, క్రీడలను ప్రజల దైనందిన జీవితంలో భాగం చేసుకునేలా ప్రోత్సహిస్తోంది. నివాళి, ఆట, కదలిక అనే నినాదాలతో 2026 జాతీయ క్రీడా దినోత్సవాన్ని మూడు రోజుల పాటు దేశవ్యాప్త ప్రచార కార్యక్రమంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది "ఏక్ గంటా ఖేల్ కే మైదాన్ మే" అనే పిలుపుతో ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా వివిధ క్రీడా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులు డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ, అర్జున్ రామ్ మేఘువాల్ ఈ ప్రచారంలో భాగంగా క్రికెట్ మ్యాచ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మీడియాతో మాట్లాడిన డాక్టర్ మాండవీయ... ఫిట్‌గా, ఆరోగ్యంగా ఉండటానికి ప్రతి ఒక్కరూ వారానికి కనీసం ఒక గంట పాటు ఆట స్థలంలో గడపాలని పిలుపునిచ్చారు. సమృద్ధి గల దేశాన్ని నిర్మించడానికి ఆరోగ్యకరమైన యువత, సమాజం అత్యంత ఆవశ్యకమని ఆయన పేర్కొన్నారు.

బైట్ ... మన్‌సుఖ్ మాండవీయ

NSD

**TEXTILES - CCTRA MEETING:**

వస్త్ర పరిశోధనా సంఘాల సమన్వయ కమిటీ రెండవ సమావేశం నేడు న్యూఢిల్లీలో జరిగింది. ఈ సమావేశానికి వస్త్ర మంత్రిత్వ శాఖ కార్యదర్శి నీలం షామి రావు అధ్యక్షత వహించినట్లు

వస్త్ర మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపింది. వస్త్ర పరిశోధనా వ్యవస్థకు సంబంధించిన కీలక విషయాలను చర్చించడానికి, సంఘాల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడానికి ఈ సమావేశం సమన్వయ కమిటీ సభ్యులను, పరిశోధనా సంఘాల ప్రతినిధులను ఒకచోట చేర్చినట్లు వెల్లడించింది.

NSD

**PM-UZBEKISTAN:**

Prime Minister Narendra Modi is reaching Uzbekistan today. The business between both countries has increased manifold in recent years and the upcoming visit of PM Modi is expected to increase the business oppertunities to both countries. India is among top 10 trade partners of Uzbekistan with bilateral trade of around one billion. Both countries want to double this figure in the next three years. The major items of India's exports are pharmaceutical products, mechanical equipment, vehicle parts, services, frozen buffalo meat, optical instruments and equipment and mobile phones. India's import from Uzbekistan consists largely of fruit and vegetable products, services, fertilizers, juice products and extracts, and lubricants. Talking to Aakashwani News Alisher Shaykhov, advisor to the chairman of the Chamber of Commerce and Industry of Uzbekistan said that both countries have the potential to double their business in the coming years and the sectors will be predominantly related to health Pharma IT and agriculture. Speaking to Aakashwani, Smita Pant the Ambassador of India in Uzbekistan said that both countries will also discuss of connectivity issue.

**UP-RAJNATH:**

Defence Minister Rajnath Singh today said that India has emerged not merely as a major economy but as a nation confident in its civilisational heritage, culture and capabilities. Addressing the 11th Convocation ceremony of Babasaheb Bhimrao Ambedkar University in Lucknow, Shri Singh said that when India speaks today, the world listens. The Defence Minister said that the biggest transformation in New India is that the country is no longer merely following global rules but is also contributing in making rules. The Defence Minister said that national pride in language,

culture, and civilisation enhances a nation's self-reliance and progress. He said that India is in a better position and the government is focused on making India stronger in all ways - economically, mentally, culturally. Mr Singh also said that universities should have the purpose of nation-building beyond degree distribution. He said that educational institutions must nurture young people with a passion for nation-building, committed to the ideals of justice, equality, liberty, and fraternity. **(Byte...RAJNATH)** Shri Singh also highlighted that there have been improvements in the quality, accessibility, and affordability of education in India in the last 12 years. He added that expenditure in Research & Development has doubled and a new National Education Policy has been implemented after 34 years. Shri Singh said these changes have motivated Indian youth to create many startups, unicorns, and advanced technologies.

**SITHARAMAN US VISIT:**

Union Minister for Finance & Corporate Affairs Nirmala Sitharaman today highlighted India’s broad-based growth, reform momentum and expanding opportunities for long-term investment in Chicago. The Finance Minister today addressed a high-level Business Roundtable with leading investors and business leaders. A key focus of the meeting was “Manufacture in India — for India and for the world”, with opportunities across manufacturing, AI & digital, financial services, infrastructure, food processing, defence and advanced technologies. In her address to the investors, the Union Finance Minister outlined "Why India, Why Now" — a combination of strong domestic demand, investment-led growth, macroeconomic resilience, a deep talent pool and rapidly expanding digital and physical infrastructure. As global companies reassess supply chains and capital allocation, India offers not only scale as a market, but increasing depth as a long-term investment and operating platform.

**INDIA - NEPAL FLASH FLOOD**

The External Affairs Ministry has said that 88 Indian nationals have been rescued so far in Nepal following flash flood tragedy on Wednesday. In a social media post, External Affairs Ministry spokesperson Randhir Jaiswal said that 287 Indian nationals are reportedly missing. He said, around 128 people of Indian origin, holding other nationalities also remain

missing. Mr Jaiswal informed that four Indian nationals were rescued today from a hydropower project in Rasuwa. He added that 120 Indian nationals crossed into Nepal from China today. The Ministry said, six forensic expert teams from India are expected to reach Kathmandu today to assist in analysis of DNA samples for identification of mortal remains. A specialized technical team for tunnel rescue reconnaissance reached Kathmandu yesterday and started working to assist in tunnel rescue in the impacted area. Based on their recommendation, a specialized tunnel rescue team from India with equipment is expected to reach Nepal today.

**RAJNATH – NEPAL:**

Defence Minister Rajnath Singh today said that India is concerned about the crisis situation in Nepal. Talking to reporters in Lucknow, Mr Singh said that Prime Minister Narendra Modi has stated that India is ready to provide all the assistance needed by Nepal. The Defence Minister added that India has been continuously sending assistance to the neighbouring country.

**NEPAL-PREZ – FLOOD:**

Nepal President Ramchandra Paudel today expressed gratitude to his Indian counterpart Droupadi Murmu for her concern and the support extended by the government of India following the devastating flash floods in Nepal that left hundreds dead and caused widespread destruction. Paudel also conveyed condolences over the tragic loss of Indian lives in the aftermath of the catastrophic flood on Wednesday. Meanwhile, the Ministry of External Affairs (MEA) yesterday stated that 149 Indian nationals crossed over safely into Nepal from China, while 320 people continue to remain missing or not contactable, in the wake of the deadly floods in Nepal. The death toll from the flash floods reached 616 while hundreds remain missing, local media reported, citing officials. The massive flood that struck Nepal's Rasuwa originated in the Tibetan region of China. It swept through the transboundary Bhote Koshi River, leaving a trail of destruction in the country.

**NEPAL FLOODS-UNIDENTIFIED BODIES:**

Nepal authorities have decided to bury 229 unidentified and unclaimed bodies recovered from the devastating floods in the Bhote Koshi River in southern Chitwan district. The decision was taken due to the deteriorating condition of the bodies and concerns over the risk of infection. According to the National Disaster Risk Reduction and Management Authority, a total of 626 bodies recovered from the floods had been collected as of Saturday morning. As the number of bodies continued to rise, Chitwan district faced difficulties in preventing the remains from decomposing due to a lack of adequate space and facilities at local hospitals. The bodies had been kept under temporary arrangements. Health experts warned that the increasing decomposition and foul smell from the bodies could raise the risk of infection and potentially contribute to the spread of an epidemic. Following the warning, the District Security Committee, Chitwan, decided to bury all unidentified and unclaimed bodies in an open area in Devghat of Bharatpur Metropolitan City. Authorities said DNA samples would be collected from all the bodies before burial. Records will also be maintained using identification or reference numbers so that the bodies can be identified in the future, if possible.

**GOVT - PER DROP MORE CROP:**

The government has said that more than 115 lakh hectares of farmland have been brought under micro-irrigation under the Per Drop More Crop scheme as of July this year. The initiative aims to promote efficient use of water at the farm level and improve water-use efficiency in agriculture. The initiative began in January 2006 as the Centrally Sponsored Scheme for Micro Irrigation. From 2015-16 to 2021-22, it was officially named Per Drop More Crop and implemented as a core component of the Pradhan Mantri Krishi Sinchayee Yojana. Under this scheme, the government provides financial assistance of up to five hectares per beneficiary to install micro irrigation systems. Small and marginal farmers receive 55 per cent, and other farmers receive 45 per cent financial assistance. Central assistance of over eight thousand 123 crore rupees has been released in the last three years. The scheme promotes precision water management to enhance crop productivity and increase farmers' incomes.